www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం

తెలుగు దినపత్రిక
ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

## జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ, అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్


9550100197,9490111460

గురువారం 11-06- 2026
సంపుటి: 2 సంచిక: 47
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS
పేజీలు : 10
వెల: రూ.2.00
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



## హైడ్రా కమిషనర్ కు తలంటిన హైకోర్టు

**హైదరాబాద్, జూన్ 10:** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తీరుపై హైకోర్టు అసంతృప్తికోర్టు ధిక్కరణ కేసుకు సంబంధించి 'హైడ్రా' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) కమిషనర్ ఏవీ రంగనాథ్ తీరుపై తెలంగాణ హైకోర్టు మరోసారి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. భూ వివాదాలకు సంబంధించిన కేసుల్లో న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాలను పదేపదే ధిక్కరించడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. వివాదాస్పద ఆస్తుల వ్యవహారంలో కోర్టు ఉత్తర్వులను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలపై దాఖలైన పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా వివాదాస్పద స్థలాల్లో సైన్ బోర్డుల తొలగింపు, యథాతథ స్థితి (స్టేటస్ కో) పాటించకపోవడం వంటి అంశాలను కోర్టు ప్రస్తావించింది. కమిషనర్ అనుసరిస్తున్న వైఖరి, ప్రక్రియాపరమైన లోపాలపై న్యాయస్థానం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. వ్యక్తిగతంగా హాజరు కాలేని పక్షంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరణ ఇచ్చే అవకాశాన్ని వినియోగించుకోకపోవడాన్ని తప్పుబట్టింది. విచారణకు గైర్హాజరవుతూ మినహాయింపు కోరుతూ కనీసం అఫిడవిట్ కూడా దాఖలు చేయకపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనమని ఘాటు వ్యాఖ్యలు చేసింది. హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, 20 రోజుల వరకు బోర్డును ఎందుకు తొలగించలేదో, విచారణకు ఎందుకు హాజరు కాలేదో వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ ధర్మాసనం విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది. అనంతరం హైడ్రా తరపు న్యాయవాది అఫిడవిట్ సమర్పించడంతో వ్యక్తిగత హాజరు నుంచి కమిషనర్‌కు మినహాయింపునిచ్చింది. అయితే, దాఖలు చేసిన అఫిడవిట్ అసంపూర్తిగా, నిర్లక్ష్యంగా ఉందని అభిప్రాయపడిన కోర్టు.. మరింత సమగ్రమైన నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేయడం రంగనాథ్ వృత్తిపరమైన కెరీర్‌పై ప్రభావం చూపుతుందని, ఈ విషయాన్ని ఆయనకు స్పష్టం చేయాలని న్యాయవాదికి సూచిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.




### అత్యధిక కాలం ప్రధానిగా

# మోడీ రికార్డు

### నిరంతరాయంగా 4,399 రోజులు ప్రధానిగా సేవలు

**న్యూఢిల్లీ, జూన్ 10:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. అత్యధిక కాలం నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగిన నేతగా జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును ఆయన అధిగమించారు. నెహ్రూ 4,398 రోజుల పాటు ఈ పదవిలో ఉండగా, మోదీ 4,399 రోజులు పూర్తి చేసుకుని నూతన చరిత్రను లిఖించారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణకు చెందిన బీజేపీ నాయకులు రామచంద్రరావు ప్రధాని మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఇది ఒక చారిత్రక మైలురాయి అని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలకు, అచంచలమైన నమ్మకానికి మోదీ నిదర్శనమని, ఆయన పదవీకాలం



## జోడేఘాట్ ను సందర్శించిన ట్రైని ఐఏఎస్ లు

**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి 10:** ఆదివాసుల ఆరాధ్యదైవం, గిరిజన వీరుడు కొమరం భీమ్ పోరాట గడ్డ జోడేఘాట్‌ను బుధవారం ట్రైనీ ఐఏఎస్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భీమ్ సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించి ఆయన త్యాగాలను స్మరించుకున్నారు. తరువాత జోడేఘాట్‌లోని మ్యూజియాన్ని సందర్శించిన అధికారులు ఆదివాసీల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల గురించి ఆసక్తిగా తెలుసుకున్నారు. కొమరం భీమ్ చరిత్ర, నిజాం పాలనకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాట విశేషాలను మ్యూజియం క్యూరేటర్‌ను అడిగి తెలుసుకున్నారు. మ్యూజియంలో భద్రపరిచిన ఆదివాసీ గిరిజన సమాజాలకు సంబంధించిన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే వస్తువులను పరిశీలించారు. సంప్రదాయ ఆభరణాలు, అలంకరణ సామగ్రి, ఆదివాసి గిరిజనులు వ్యవసాయంలో వినియోగించిన పనిముట్లు, కొమరం భీమ్ విగ్రహం, ఆయన అనుచరుల ప్రతిమలు, గుస్సాడీ వేషధారణలో రూపొందించిన ప్రతిమలను ఆసక్తిగా తిలకించారు. ఆదివాసీ సంస్కృతి, చరిత్రను భావితరాలకు చేరవేసే కేంద్రంగా జోడేఘాట్ మ్యూజియం నిలుస్తోందని



### కోటి మంది మహిళలను

# కోటీశ్వరులను చేస్తాం

### : మహిళా సంఘాలకు మరో 3 వేల బస్సులు
### : సీఎం రేవంత్

హైదరాబాద్ 10: రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే వరకు ప్రభుత్వం విశ్రమించదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళా శక్తి పథకం కింద ఇప్పటికే ఆర్టీసీకి అప్పగించిన 553 బస్సులకు అదనంగా మరో 3 వేల బస్సులను మహిళా సంఘాల ద్వారా అద్దె ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు అప్పగిస్తామని ప్రకటించారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మహిళా వారోత్సవాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాల యాజమాన్యంలోని 553 బస్సుల నిర్వహణను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు అప్పగిస్తూ బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు,

## నిఘానేత్రంలోమరింత పటిష్టం

### ఆదిలాబాద్‌లో 300 సీసీటీవీ కెమెరాల ప్రారంభం
### నిందితుల గుర్తింపులో కీలకంగా సీసీటీవీలు
### కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రం నుండి పర్యవేక్షణ




**జననినాదం, ఆదిలాబాద్ 10:** జిల్లాలో ప్రజల భద్రత, నేరాల నియంత్రణకు సాంకేతికతను మరింతగా వినియోగించేందుకు ఏర్పాటు చేసిన 300 నూతన సీసీటీవీ కెమెరాలను రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ బుధవారం ప్రారంభించారు. స్థానిక కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో కెమెరాల వ్యవస్థను ప్రారంభించి పనితీరును పరిశీలించారు. అంతకుముందు పోలీస్ గెస్ట్ హౌస్‌లో జిల్లా సాయుధ పోలీసు సిబ్బంది డీజీపీకి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ప్రాంగణంలో మొక్కను నాటి పచ్చదనం ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు. జిల్లా వ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేసిన 300 సీసీటీవీ కెమెరాల్లో 220 గ్రామీణ ప్రాంతాల్లో, 80 పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. వీటి ద్వారా నేరాల నివారణ, నిందితుల గుర్తింపు, ట్రాఫిక్ పర్యవేక్షణ, ప్రజల భద్రతకు మరింత తోడ్పాటు అందనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రజలకు మెరుగైన భద్రతా సేవలు అందించేందుకు తెలంగాణ పోలీసు శాఖ కట్టుబడి ఉందన్నారు.




## మోదీజీ వర్ధిల్లు నూరేళ్లు

### నెహ్రూ రికార్డును బద్దలు కొట్టిన మోదీ!
### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ 10:** భారత్ లో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగుతున్న మోదీ2047 వరకు మోదీయే ప్రధానిగా కొనసాగుతారుప్రపంచంలోనే భారత్ ను విశ్వగురు స్థానంలో నిలబెట్టడం ఖాయం. మీనాక్షి నటరాజన్ వ్యవహారం ఎన్నికల కమిషన్ పరిధిలోనిది.



## భువనగిరిలో ఉపముఖ్యమంత్రి పర్యటన

**భువనగిరి 10:** భువనగిరి నియోజకవర్గంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం పర్యటించి, రూ.11 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు విద్యుత్ శాఖ అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేసారు. భువనగిరిలో నూతనంగా నిర్మించిన విద్యుత్ శాఖ (ాఖఆఅఒ) యాదాద్రి ఎస్‌ఈ సర్కిల్ కార్యాలయ భవనాన్ని, అలాగే భూదాన్ పోచంపల్లి మండలం వంకమామిడి గ్రామంలో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. భువనగిరి సర్కిల్ ఆఫీస్ స్టోర్స్ కాంప్లెక్స్ (గోడౌన్) నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. భట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు ఆధునిక మౌలిక వసతుల కల్పనకు మనప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తామని అన్నారు.




## పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక

### గ్రామసభలను బలోపేతం చేసి ఆదివాసీ గిరిజన హక్కులను కాపాడాలి: మంత్రి సీతక్క

రాజేంద్రనగర్‌లో పీసా చట్టం అమలుపై రెండు రోజుల రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ ప్రారంభంషెడ్యూల్డ్ ప్రాంతాల్లో గ్రామసభల సాధికారత, స్థానిక స్వపరిపాలన బలోపేతం, ఆదివాసీల హక్కుల పరిరక్షణకు పీసా (ఖజీనిఇఫ్ట్రజీఎజీబిబ ఇలీబివనిబతినీని బినీ రాఇఫ్ట్రవటబీశ్రీవట ంతీవజీబ ంఇబి) చట్టం అత్యంత కీలకమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క అన్నారు. పీసా చట్టంపై అవగాహన లోపాలు ఇంకా కనిపిస్తున్న నేపథ్యంలోనే అధికారులు,



## సొంతంగానే పోటీ చేస్తాం

### క్లారిటీ ఇచ్చిన అమిత్ షా

**న్యూఢిల్లీ, జూన్ 10:** తెలంగాణలో బీజేపీ పార్టీ పొత్తులకు సంబంధించి కేంద్రమంత్రి అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఏ ప్రాంతీయ పార్టీతో పొత్తు ఉండదని తేల్చి చెప్పారు. ఒంటరిగానే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ హైకమాండ్ దృష్టి పెట్టినట్లు స్పష్టం చేశారు. ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో పొత్తులు పెట్టుకోవడం వల్ల బీజేపీకి లాభం చేకూరలేదని భావిస్తున్న అధిష్ఠానం.. సొంతంగా ఎదగడంపై ఫోకస్ పెట్టింది. తెలంగాణలో బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు కలిసే ఉన్నాయంటూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలు పదే పదే తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్ మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయని.. అందుకే బీఆర్‌ఎస్ ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో జరిగిన అవినీతిపై నరేంద్ర మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని నిలబెట్టాలని దృష్టి పెట్టినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు జరిగే ప్రతి రాష్ట్రంలో ఒంటరిగానే




## భారతీరాజాకి సీఎం విజయ్ నివాళి

### అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఏర్పాట్లు

**చెన్నై, జూన్ 10:** దిగ్గజ దర్శకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత భారతీరాజా (84) మృతికి తమిళనాడు ప్రభుత్వం అత్యున్నత గౌరవాన్ని ప్రకటించింది. తమిళ సినిమాకు ఆయన చేసిన అసమాన సేవలకు గుర్తింపుగా భారతీరాజా అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి విజయ్ ప్రకటించారు. 'తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్' విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అంతకుముందు, చెన్నైలోని నివాసానికి చేరుకున్న సీఎం విజయ్.. దర్శకుడి పార్థివ దేహానికి పూలమాల వేసి భావోద్వేగ నివాళులర్పించారు. దక్షిణాది చలనచిత్ర రంగంలో అద్భుతమైన చిత్రాల సృష్టికర్తగా, క్రియేటివ్ డైరెక్టర్‌గా ప్రసిద్ధి చెందిన దర్శక శిఖరం భారతీరాజా మరణం భారతీయ సినీ పరిశ్రమనుగ్భ్రాంతికి గురిచేసింది. గత కొంతకాలంగా వయోవృద్ధాప్య సమస్యలు, తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యంతో బాధపడుతున్న ఈ పద్మశ్రీ అవార్డు గ్రహీత, చెన్నైలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. భారతీయ చలనచిత్ర వ్యాకరణాన్ని మార్చేసిన లెజెండరీ డైరెక్టర్ మరణవార్త

జననినాదం

గురువారం 11 జూన్ 2026

# కోటి మంది మహిళలనుకోటీశ్వరులను చేస్తాం

మొదటిపేజీ తరువాయి...

స్వయం సహాయక సంఘాల మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ. ప్రస్తుతం స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది సభ్యులున్నారని, ఆ సంఖ్యను కోటి మందికి పెంచాలని పిలుపునిచ్చారు. "కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే బాధ్యత నాది" అని పేర్కొన్నారు. 2034 నాటికి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలు స్థానికంగా వ్యాపార ప్రణాళికలు రూపొందించుకోవాలని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో త్వరలో పర్యటిస్తానని సీఎం వెల్లడించారు. మహిళా శక్తికి ఈ ప్రభుత్వంలో ప్రత్యేక స్థానం ఉందని స్పష్టం చేశారు. రైతులు లాభసాటి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని, వరి, మొక్కజొన్నలతో పాటు కందులు, మినుములు, పెసర్లు, కూరగాయలు, పండ్ల తోటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. పంటల మార్పిడి, రైతుల్లో అవగాహన కల్పించే బాధ్యతను మహిళా సంఘాలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు రూ. 2,400 కోట్లతో అంతర్జాతీయ పండ్ల మార్కెట్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లను మహిళల పేరిటే మంజూరు చేస్తున్నామని, పట్టణాల్లో నిర్మించనున్న లక్ష ఇళ్లను కూడా మహిళల పేరుతోనే ఇస్తామని సీఎం ప్రకటించారు. మహిళల పర్యవేక్షణలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 10 వేల కోట్లకు పైగా చెల్లించినట్లు సీఎం తెలిపారు. రాష్ట్రంలోని 27 వేల పాఠశాలల నిర్వహణ బాధ్యతను అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో మహిళలకు అప్పగించినట్లు చెప్పారు. మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలను కూడా మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి మహిళా సంఘాలు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల స్త్రీశక్తి భవనాలను ప్రారంభించామని, భవిష్యత్తులో జిల్లా కేంద్రాల్లో కార్పొరేట్ స్థాయిలో మహిళా శక్తి భవనాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాలకు రూ. 61 వేల కోట్ల బ్యాంకు అనుసంధానం కల్పించడంతో పాటు సున్నా వడ్డీ రుణాల కోసం రూ. 2 వేల కోట్లు బ్యాంకులకు చెల్లించినట్లు సీఎం వెల్లడించారు. ఈ సందర్భంగా మహిళా శక్తి, మహాలక్ష్మి పథకాల కింద స్వయం సహాయక సమాఖ్యలు, మండల మహిళా సమాఖ్యలకు చెక్కులను అందజేశారు. ఆర్టీసీకి అప్పగించిన బస్సులపై అద్దె రూపంలో రూ. 20.34 కోట్ల చెక్కు,మహిళల ఉచిత ప్రయాణం కింద ఆదా చేసిన రూ. 10,700 కోట్లు, వడ్డీ లేని రుణ పథకం కింద రూ. 500 కోట్ల చెక్కులను అందించారు.

# ప్రధాని గా మోదీ రికార్డు

హైదరాబాద్10: భారత ప్రజాస్వామ్య ప్రయాణంలో నేడు ఒక చారిత్రాత్మక మైలురాయి అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్ర రావు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారతదేశంలో అత్యధిక కాలం సేవలందించిన ఎన్నికైన ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించడం ప్రతి భారతీయుడికి అపార గర్వకారణం. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు తార్నాకలో పరమశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మోదీ గారికి దీర్ఘాయుష్షు, సంపూర్ణ ఆరోగ్యం, అలాగే మాతృభూమి సేవలో మరింత శక్తి కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4,399 రోజుల ఈ సేవా ప్రయాణం కేవలం పదవీకాల రికార్డు మాత్రమే కాదు. శక్తివంతమైన, సమృద్ధిశాలి, అభివృద్ధి చెందిన, ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో ఇది ఒక స్వర్ణిమ అధ్యాయం. మోదీ నాయకత్వంలో దేశం సేవ, సుశాసన్, గరీబ్ కల్యాణ్, వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు సాగుతోంది. ఆయన ప్రజా జీవితంలోని ప్రతి రోజు మా భారతి సేవకు, 140 కోట్ల భారతీయుల సంక్షేమానికి అంకితమైంది తెలిపారు.

పూజలు జరిపిన బీజేపీ నేతలు



# సొంతంగానే పోటీ చేస్తాం

మొదటిపేజీ తరువాయి...

పోటీ చేసి.. బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని తాజాగా అమిత్ షా పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే దక్షిణాది రాష్ట్రాలు.. మరీముఖ్యంగా తెలంగాణపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టిందని కూడా అమిత్ షా తేల్చి చెప్పినట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో బీజేపీ.. ఎక్కువకాలం ప్రాంతీయ పార్టీలపై ఆధారపడటం వల్ల.. స్వతంత్రంగా బలాన్ని పెంచుకోలేకపోయామనే భావన బీజేపీ అగ్రనాయకత్వానికి వచ్చిందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. అందుకే ఇతర పార్టీలపై ఆధారపడకుండా.. బీజేపీ బలాన్ని సొంతంగా పెంచాలని యోచిస్తున్నట్లు అమిత్ షా వ్యాఖ్యలు అర్థం చేసుకోవాలని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకోవడం వల్ల.. అప్పటికప్పుడు ఎన్నికల సమయంలో కొన్ని సీట్లు, ఇతర పార్టీలతో కలిసి అధికారంలోకి వచ్చినప్పటికీ.. దీర్ఘకాలంలో మాత్రం అవి బీజేపీని ఎదగకుండా అడ్డుకుంటున్నాయనే ఆలోచనకు బీజేపీ వచ్చినట్లు తెలుస్తోంది. అందుకే పొత్తుల ద్వారా సీట్లు, అధికారాన్ని దక్కించుకోవడం కంటే.. కాస్త ఆలస్యమైనా సరే సొంతంగా కేడర్, ఓటు బ్యాంకును సాధించాలనే లక్ష్యంతో కమలం పార్టీ అడుగులు వేస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. జాతీయ పార్టీగా ఉన్న శాశ్వతంగా నిలదొక్కుకోవాలంటే.. ఇతర పార్టీలపై ఆధారపడకుండా సొంత బలంతో ఎదగాల్సిందేననే బీజేపీ నాయకత్వం ఆలోచిస్తుందని అభిప్రాయపడుతున్నారు. అమిత్ షా చేసిన ప్రకటనతో ఇప్పుడు తెలంగాణలో త్రిముఖ పోరు నెలకొననుంది. నిజంగానే బీజేపీ పొత్తులు లేకుండా ఎన్నికల బరిలోకి దిగితే.. తెలంగాణ రాజకీయాలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య త్రిముఖ పోరుగా కొనసాగనున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# అత్యధిక కాలం ప్రధానిగా మోడీ రికార్డు

మొదటిపేజీ తరువాయి...




దేశ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని కొనియాడారు. నరేంద్ర మోదీ 2014 మే 26న తొలిసారిగా ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2019లో రెండోసారి, 2024 జూన్ 9న సంకీర్ణ ప్రభుత్వ సారథిగా మూడోసారి పగ్గాలు చేపట్టారు. మోదీ నాయకత్వంలో పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, ఆర్టికల్ 370 రద్దు, నక్సలిజం అణచివేత, సరిహద్దుల బలోపేతం వంటి కీలక రంగాల్లో దేశం గణనీయమైన పురోగతి సాధించిందని రామచంద్రరావు వివరించారు. మరోవైపు, ప్రధాని మోదీ ఘనతను అభినందిస్తూ కేంద్ర కేబినెట్ తీర్మానం చేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు‹

బాబు, లోకేష్ శుభాకాంక్షలుపధానమంత్రి నరేంద్ర మోదీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. సుదీర్ఘకాలం ప్రధానిగా కొనసాగుతూ ఒక చారిత్రక మైలురాయిని అందుకున్న సందర్భంగా మోదీకి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కేవలం దేశాన్ని పాలించడమే కాకుండా, దాని గతిని మార్చే కొద్దిమంది నేతల్లో మోదీ ఒకరని చంద్రబాబు కొనియాడారు. గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరుసగా 4,399 రోజులు ప్రధానిగా సేవలందించారని, ఈ ప్రయాణంలో ప్రతి స్థాయిలో భారతదేశాన్ని మార్చడానికి విశేషంగా కృషి చేశారని చంద్రబాబు పేర్కొన్నారు. సామాన్యుడి జీవితం నుంచి ప్రపంచ వేదికపై దేశ ప్రతిష్ఠ వరకు ప్రతి అంశంలోనూ ఆయన ముద్ర ఉందని వివరించారు. "ఇంట్లోని మంచినీటి కుళాయి నుంచి చంద్రయాన్ విజయం వరకు, పొలంలోని రైతు ఆకాంక్షల నుంచి సరిహద్దులోని సైనికుడి ధైర్యం వరకు.. ప్రగతి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా మోదీ చూశారు" అని అన్నారు. బలహీన వర్గాలకు మద్దతిస్తూనే, ఆర్థిక సంస్కరణలతో అభివృద్ధికి బాటలు వేయడం ఆయన పాలనలోని ప్రత్యేకత అని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మోదీ నాయకత్వంలో నేడు భారతదేశం తన భవిష్యత్తుపై మరింత విశ్వాసంతో, లక్ష్యాలపై మరింత ఆశావహ దృక్పథంతో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున మోదీకి మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. వికసిత భారత్ అనే మోదీ దార్శనికతకు అనుగుణంగా స్వర్ణాంధ్రను నిర్మించేందుకు తాము కట్టుబడి ఉన్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. మోదీ రికార్డు అనితరసాధ్యం: నారా లోకేశ్ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి కొనసాగుతుండడంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వరుసగా ఎన్నికై, దేశాన్ని అత్యధిక కాలం పాలించిన నేతగా మోదీ నిలవడం చరిత్రాత్మకమని అన్నారు. ఈ విషయంపై నారా లోకేశ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ, "మన దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును అధిగమించి మోదీ నెలకొల్పిన ఈ రికార్డు అనితరసాధ్యం" అని కొనియాడారు. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే ఒక అజేయశక్తిగా సగర్వంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అవకాశాలు, గౌరవం కల్పించడంతో పాటు, దేశాన్ని స్వావలంబన, సాధికారత దిశగా నడిపించిన ఘనత మోదీకే దక్కుతుందని లోకేశ్ ప్రశంసించారు. మోదీ సమర్థవంతమైన నాయకత్వానికి జేజేలు పలుకుతున్నట్లు ఆయన తన ప్రకటనలో వివరించారు.

# భారతీరాజాకి సీఎం విజయ్ నివాళి

మొదటిపేజీ తరువాయి...



దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది సినీ అభిమానులను, చిత్ర పరిశ్రమను తీవ్ర శోకసంద్రంలో ముంచెత్తింది. భారతీరాజా మరణవార్త తెలియగానే తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తీవ్రగ్భ్రాంతికి లోనయ్యారు. చెన్నై నీలాంకరైలోని దర్శకుడి నివాసానికి స్వయంగా చేరుకున్న సీఎం విజయ్.. భారతీరాజా పార్థివ దేహానికి పూలమాల వేసి చేతులు జోడించి అంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదారుస్తూ తన గాఢ సానుభూతిని తెలియజేశారు. తమిళ సినిమా రంగానికి పితామహుడి లాంటి వ్యక్తిని కోల్పోయామంటూ సీఎం విజయ్ భావోద్వేగానికి గురైన విజువల్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

అధికారిక లాంఛనాలతో వీడ్కోలు తమిళ చలనచిత్ర పరిశ్రమకు, కళారంగానికి భారతీరాజా చేసిన అసమానమైన సేవలకు గుర్తింపుగా ఆయన అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి విజయ్ ప్రకటించారు. అంతకుముందు, తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ తమ వ్యవస్థాపక అధ్యక్షుడైన భారతీరాజాకు తుది వీడ్కోలు పలికేందుకు ప్రభుత్వ గౌరవ వందనాన్ని కల్పించాలని ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది. అసోసియేషన్ అభ్యర్థనకు తక్షణమే స్పందించిన సీఎం విజయ్.. ఈ గౌరవప్రదమైన నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఒక అధికారిక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ భారతీరాజా సేవలను స్మరించుకుంది. 2020లో పలువురు ప్రముఖ నిర్మాతలను ఏకం చేస్తూ భారతీరాజా స్థాపించిన 'ఏఈంఖం' సంస్థ ఆయన దూరదృష్టితో కూడిన నాయకత్వం వల్లే నేడు 400 మందికి పైగా క్రియాశీల నిర్మాతలతో బలమైన శక్తిగా ఎదిగిందని పేర్కొంది. కాలాతీత కావ్యాల సృష్టికర్త1977లో వచ్చిన '16 వయతినిలే' (తెలుగులో 'పదహారేళ్ల వయసు') చిత్రంతో దర్శకుడిగా పరిచయమై అప్పటివరకు ఉన్న ట్రెండ్‌ను సమూలంగా మార్చేశారు భారతీరాజా. తెలుగు చిత్రసీమతోనూ ఆయనకు విడదీయరాని బంధం ఉంది. తెలుగులో ఆయన తెరకెక్కించిన క్లాసిక్ ప్రేమకావ్యం 'సీతాకోకచిలుక' ఉత్తమ చిత్రంగా జాతీయ అవార్డుతో పాటు నంది పురస్కారాన్ని కూడా గెలుచుకుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి 'పద్మశ్రీ' (2004) పురస్కారంతో పాటు మొత్తం 6 జాతీయ చలనచిత్ర అవార్డులు, 6 తమిళనాడు రాష్ట్ర అవార్డులను ఆయన సొంతం చేసుకున్నారు. దర్శకుడిగానే కాకుండా, నటుడిగానూ ఎన్నో అద్భుతమైన పాత్రలతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న భారతీరాజా.. నిర్మాతలు, దర్శకులు, నటుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేశారు.

# మోదీజీ వర్ధిల్లు నూరేళ్లు

మొదటిపేజీ తరువాయి...



కరీంనగర్ మీడియాతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి. మోదీ ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించాలంటూ ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి. ప్రదాన మంత్రి నరేంద్రమోదీ రాబోయే 2047 సంవత్సరం వరకు భారత ప్రధానమంత్రిగా కొనసాగుతారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రపంచంలోనే భారత్ ను విశ్వగురు స్థానంలో నిలబెట్టే వరకు మోదీ విశ్రమించబోరని చెప్పారు. భారత ప్రధానిగా 4398 రోజులు పూర్తి చేసుకుని పండిట్ జవహార్ లాల్ నెహ్రూ రికార్డును మోదీ బద్దలు కొట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని శ్రీమహాశక్తి ఆలయంలో స్థానిక బీజేపీ నేతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళు వర్ధిల్లాలని, అభివృద్ధిలో భారత్ ను ప్రపంచంలోనే నెంబర్ వన్ దేశంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా క్రుషి చేస్తున్న మోదీకి భగవంతుడి ఆశీస్సులు అందించాలని కోరుతూ బండి సంజయ్ ఈ పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక బీజేపీ కార్పొరేటర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ. 'దేశ ప్రధానిగా 4,398 రోజులు ప్రధానిగా పూర్తి చేసుకుని జవహార్ లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టి అత్యధిక కాలం ప్రధానిగా చేసిన మహానుభావుడు నరేంద్రమోదీ. ఈ నేపథ్యంలో నాతోపాటు ఎంతో మంది దేశవ్యాప్తంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నెహ్రూ పాలనలో అవినీతి, అరాచకాలు, అస్తవ్యస్త, బంధుప్రీతి పాలన కొనసాగింది. కానీ మోదీ పాలనలో అందుకు భిన్నంగా అవినీతి, బంధుప్రీతికి తావు లేకుండా నిజాయితీ, నిబద్ధతతో పాలనను కొనసాగిస్తున్నారని కొనియాడారు. మోదీ 12 ఏళ్ల పాలనలో దేశంలోని 25 కోట్ల మందిని పేదరికం నుండి బయట పడేశారు. రోడ్లు, రైల్వే, ఎయిర్, టెలికమ్యూనికేషన్ రంగాల్లో అనూహ్యమైన ప్రగతి సాధించారు. పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాలను కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నారు. అవినీతికి తావులేకుండా సమాజంలోని అట్టడుగునున్న చిట్ట చివరి వ్యక్తికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత మోదీకే దక్కుతుంది. అలాంటి గొప్ప వ్యక్తి నిండు నూరేళ్లు వర్ధిల్లాలి. 2047 వరకు దేశ ప్రధానిగా కొనసాగాలి. మోదీకి అమ్మవారు ఆయురారోగ్యాలతోపాటు శక్తిని కూడా ప్రసాదించాలని కోరుతున్నారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ పత్రాలను తిరస్కరించిన వ్యవహారం ఎన్నికల కమిషన్ పరిధిలోనిది. ఈ అంశాన్ని ఎన్నికల కమిషన్ చూసుకుంటుంది.

# పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక

మొదటిపేజీ తరువాయి...

ప్రజాప్రతినిధులు, సర్పంచులు, పీసా కోఆర్డినేటర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు సమగ్ర శిక్షణ అవసరమనే ఉద్దేశంతో ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు.

రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ (ంఉ ఎఖీఆ)లో "షెడ్యూల్డ్-ఎ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ సంస్థల బలోపేతంలో పీసా చట్టం పాత్ర" అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. జూన్ 10, 11 తేదీల్లో జరుగుతున్న ఈ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు, పీసా మొబిలైజర్లు, కోఆర్డినేటర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మేధావుల బృంద సభ్యులు కలిపి 70 మంది పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పీసా చట్టం కేవలం ఒక చట్టం మాత్రమే కాదని, అది ఆదివాసీల ఆత్మగౌరవానికి, స్వయం నిర్ణయాధికారానికి, సహజ వనరులపై హక్కులకు రాజ్యాంగబద్ధమైన రక్షణ అని అన్నారు. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని, ముఖ్యంగా ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి గ్రామసభల బలోపేతంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని భూములు, అడవులు, జల వనరులు, ఖనిజ సంపదలపై గ్రామసభల నిర్ణయాధికారాన్ని పీసా చట్టం కల్పించినప్పటికీ, చట్టం అమలులో అనేక సవాళ్లు ఉన్నాయని చెప్పారు. చట్టం ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా సహజ వనరులు కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "పెద్ద పెద్ద సంస్థలు ప్రజలను నిరాశ్రయులను చేసే పరిస్థితులను పీసా చట్టం అంగీకరించదు. కానీ ఆ హక్కుల గురించి ఎంతమందికి అవగాహన ఉంది అనేది ప్రశ్న. అధికారులు పనిచేసే అంశంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి. చట్ట స్ఫూర్తిని అర్థం చేసుకుని అమలు చేసినప్పుడే ఆదివాసీలకు న్యాయం జరుగుతుంది'' అని మంత్రి అన్నారు. సర్పంచులు గ్రామాభివృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించేలా పీసా చట్టం అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. గ్రామసభలే స్థానిక ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలని, వాటిని మరింత శక్తివంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తాను ఉద్యమాల నుంచి వచ్చిన వ్యక్తినని, ఆదివాసీ ప్రాంతాల్లో పెరిగి అక్కడి సమస్యలను దగ్గరగా చూసిన వ్యక్తిగా గిరిజన హక్కుల పరిరక్షణ తనకు ప్రత్యేక బాధ్యతగా భావిస్తున్నానని చెప్పారు. పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు దక్కడం తనకు గర్వకారణమని, ఆ అవకాశాన్ని సమాజానికి మేలు చేసే దిశగా వినియోగించుకోవాలనే సంకల్పంతో పనిచేస్తున్నానని తెలిపారు. తన జీవిత ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ, ఆదివాసీ హక్కుల కోసం పనిచేసే యాక్షి సంస్థతో కలిసి పనిచేసిన రోజులను మంత్రి గుర్తు చేసుకున్నారు. ఆ సంస్థ తనకు ఉద్యోగావకాశం కల్పించి, న్యాయ విద్యను పూర్తి చేసుకునేందుకు తోడ్పాటునిచ్చిందని చెప్పారు. "మనం ఉన్నవారి కోసం కాకుండా, లేని వారి కోసం పనిచేయాలి. పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రజాసేవ యొక్క అసలు ఉద్దేశ్యం" అని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధి, అడవుల్లోని ఆదివాసీ గ్రామాల పరిస్థితుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రస్తావిస్తూ, ఇప్పటికీ అనేక గిరిజన ఆదివాసి ప్రాంతాల్లో ప్రాథమిక సదుపాయాల కొరత ఉందన్నారు. మరోవైపు సహజ వనరులు క్షీణిస్తున్నాయని, గుట్టలు కరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో గ్రామ పంచాయతీలు, గ్రామసభలను బలోపేతం చేయడం అత్యవసరమని చెప్పారు. వర్క్‌షాప్‌లో పాల్గొంటున్న ప్రతినిధులు తమ అనుభవాలు, సూచనలు, అభిప్రాయాలను స్వేచ్ఛగా పంచుకోవాలని మంత్రి కోరారు. ఈ చర్చల ద్వారా పీసా అమలులో ఎదురవుతున్న సవాళ్లకు పరిష్కార మార్గాలు రూపొందుతాయని, ఆదివాసీ గిరిజన హక్కుల పరిరక్షణకు మరింత బలమైన విధానాలు రూపొందించేందుకు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని సర్పంచుల కోసం రూపొందించిన "సర్పంచ్ సంవాద్" డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ప్రస్తావించిన మంత్రి, దేశవ్యాప్తంగా అవార్డులు అందుకున్న ఈ యాప్ ద్వారా తెలంగాణలోని 4,500 మంది సర్పంచులు పరస్పరం ఉత్తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు సమస్యల పరిష్కారానికి ఒకే వేదికపై చర్చించే అవకాశం లభిస్తుందని తెలిపారు. సాంకేతికతను వినియోగించి గ్రామీణ పాలనను మరింత సమర్థవంతంగా మార్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పీసా చట్టం అమలు పుస్తకాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయిలో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని, గ్రామసభల నిర్ణయాలకు గౌరవం కల్పిస్తూ ఆదివాసీల స్వపరిపాలన స్ఫూర్తిని కార్యరూపంలోకి తీసుకురావాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

# నిఘానేత్రంలోమరింత పటిష్ఠం



మొదటిపేజీ తరువాయి...

సీసీటీవీ నెట్‌వర్క్ విస్తరణతో నేరాల నియంత్రణ. దర్యాప్తులో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ, సీఐడీ, ఏసీబీ డీజీ చారు సిన్హా, మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ మౌనిక, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి, పట్టణ సీఐ సునీల్ కుమార్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 'సాలిగావ్' లో డైనోసార్ల 'ఫ్యామిలీ వాక్'!

**పెద్దవి 14.. బేబీ డైనోసార్లవి 50**
**రెండు భిన్నజాతుల సంచారం..!**
**సున్నపురాతిపై చెక్కుచెదరని సాక్ష్యాలు**
**తెలుగు నేలపై కోట్ల ఏళ్ల నాటి జీవ వైవిధ్యానికి సజీవ రూపం**
**ప్రపంచ పటంలో నిలవనున్న కన్నెపల్లి మండలం!**


ఊహ చిత్రం

**జననినాదం,మంచిర్యాల ప్రత్యేక ప్రతినిధి 10:** ఊహకందని భారీ దేహాలు.. భూమి కంపించేలా అడుగులు.. శతాబ్దాల క్రితం అంతరించిపోయిన ప్రాచీన జీవులు తెలంగాణ నేలపై సంచరించాయా? అదీ తమ పిల్లలను వెంటబెట్టుకుని గుంపులుగా విహరించాయా? అంటే.. 'అవును' అనే సమాధానం చెబుతున్నాయి తాజాగా వెలుగుచూసిన శిలాజ పాదముద్రలు. మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం సాలిగావ్ గ్రామంలో కోట్ల ఏళ్ల నాటి డైనోసార్ల అడుగుజాడలు (ట్రాక్‌వేస్) లభ్యమవడం అంతర్జాతీయంగా సైన్స్ రంగంలో పెను సంచలనంగా మారింది. బొగ్గు గనులు, అటవీ సంపదకు నిలయమైన ప్రాణహిత-గోదావరి బేసిన్.. ఇప్పుడు అరుదైన డైనోసార్ల శిలాజ సంపదతో ప్రపంచ పటంలో నిలవనుంది. ఆకుపచ్చని అడవి.. నదీ తీరం..

### డైనోసార్ల విహారం..!



శాస్త్రవేత్తల అంచనా ప్రకారం.. సుమారు 20 కోట్ల సంవత్సరాల క్రితం తెలంగాణలోని గోదావరి-ప్రాణహిత బేసిన్ ప్రాంతం దట్టమైన వృక్షసంపదతో, జలాశయాలతో అలరారేది. ఆ సమయంలో భారీ డైనోసార్లు తమ పిల్లలతో కలిసి ఈ ప్రాంతంలో సంచరించాయి. సాలిగావ్ గ్రామ శివారులోని నల్ల చెరువు అలుగు ప్రాంతంలో, నాటి తడి నేలపై ఇవి ఒకదాని వెంట మరొకటి నడుచుకుంటూ వెళ్లాయి. ఆ బురద నేల కాలక్రమేణా సున్నపురాయి (లైమ్‌స్టోన్ బెడ్స్)గా మారి, నాటి అడుగులను నేటికీ చెక్కుచెదరకుండా భద్రపరిచింది.

### 'కుటుంబ' సమేతంగా పయనం?

సాధారణంగా డైనోసార్ల శిలాజాలు అనగానే ఎముకలు, వళ్లు లభిస్తుంటాయి. కానీ, ఒకే వరుసలో అవి నడిచిన దారి (ట్రాక్‌వేస్) దొరకడం చాలా అరుదు. సాలిగావ్‌లో లభించిన గుర్తుల్లో మరో ఆసక్తికరమైన కోణం ఉంది. ఇక్కడ పెద్ద డైనోసార్ల 14 భారీ పాదముద్రలతో పాటు, దాదాపు 50 కి పైగా బేబీ డైనోసార్ల చిన్న చిన్న అడుగులు కూడా ఉన్నాయి. అంటే, శత్రువుల నుండి రక్షణ కోసం లేదా ఆహార అన్వేషణ కోసం ఇవి తమ పిల్లలను మధ్యలో ఉంచుకుని గుంపుగా, ఒక క్రమశిక్షణతో ప్రయాణించాయని ఈ ముద్రలు స్పష్టం చేస్తున్నాయి.

### రెండు భిన్నజాతుల సంచారం..

దిల్లీ విశ్వవిద్యాలయం జియాలజీ విభాగం ప్రొఫెసర్, ప్రముఖ పాలియెంటాలజిస్ట్ జీవీఆర్ ప్రసాద్ విశ్లేషణ ప్రకారం.. ఇక్కడ కేవలం ఒకే రకమైన డైనోసార్లు తిరగలేదు. ఇవి రెండు వేర్వేరు జాతులకు చెందిన రాక్షస బల్లుల అడుగుజాడలు. శాకాహార, మాంసాహార జాతులు ఒకే ప్రాంతాన్ని పంచుకున్నాయా లేదా వేర్వేరు సమయాల్లో అక్కడ నడిచాయా అనే కోణంలో పరిశోధనలు సాగాల్సి ఉంది. గతంలో ఇదే బేసిన్‌లో డైనోసార్ల ఎముకలు లభించగా, ఇప్పుడు ఏకంగా వాటి జీవన శైలిని ప్రతిబింబించే పాదముద్రలు లభించడం అంతర్జాతీయంగా సైన్స్ రంగాన్ని ఆకర్షిస్తోంది. నాటి జురాసిక్ ప్రపంచానికి సాలిగావ్ ఒక సజీవ ప్రదర్శనశాలగా నిలుస్తోంది.

# ఎస్ఐఆర్-2002 ఓటర్ల మ్యాపింగ్‌ను విజయవంతం చేయాలి

**ప్రజలందరూ భాగస్వాములు కావాలి • జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**జననినాదం,ఆదిలాబాద్, జూన్ 10:** ఎస్ఐఆర్-2002 ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో జిల్లా ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. తాను కూడా తన ఓటును ఎస్ఐఆర్-2002 ఎలక్టోరల్ రోల్‌కు విజయవంతంగా మ్యాపింగ్ చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2002లో నిర్వహించిన ప్రత్యేక సర్వే (ఎస్ఐఆర్) సమయంలో తనకు ఓటు హక్కు లేకపోవడంతో, అప్పట్లో బీహార్‌లో నమోదైన తన తండ్రి ఓటరు వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లోని 'సెర్చ్ బై ఎలెక్టర్ నేమ్' సదుపాయం ద్వారా కేవలం ఐదు ప్రాథమిక వివరాలు నమోదు చేసి సులభంగా గుర్తించినట్లు చెప్పారు. అనంతరం బీఎల్ఓ యాప్ ద్వారా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసినట్లు వివరించారు. ఈ ప్రక్రియ చాలా సులభమని, తెలంగాణలో పాత ఓటరు నమోదు ఉన్నవారు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్ ద్వారా కూడా ఎస్ఐఆర్-2002 వివరాలను తెలుసుకోవచ్చని సూచించారు. ముఖ్యంగా ఆదిలాబాద్ పట్టణం, మావల ప్రాంతాల ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటర్ల మ్యాపింగ్‌కు ఈ నెల 24వ తేదీ వరకు గడువు ఉందని, అనంతరం జూన్ 25 నుంచి బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసే ప్రక్రియ చేపడతారని తెలిపారు. గడువులోపు అర్హులైన ప్రతి ఓటరు తన వివరాలను మ్యాపింగ్ చేసుకుని ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం**



**జననినాదం, రెబ్బెన, / ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 10:** సింగరేణి సంస్థలో రిటైర్మెంట్ పొందిన కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సింగరేణి రెబ్బెన గోలేటి టౌన్ షిప్ కు చెందిన వాలంటరీ రిటైర్మెంట్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనుల శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి కు వినతిపత్రం సమర్పించారు. బుధవారం మంచిర్యాల జిల్లా మందమర్రిలోని ఎల్లందు క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో సంఘం నాయకులు మంత్రిని కలిసి పలు సమస్యలను వివరించారు. రిటైర్డ్ కార్మికులకు కనీసం రూ.10 వేల పెన్షన్ అందించాలని, ప్రతి మూడు నెలలకు పెరిగే డీఏను పెన్షన్‌లో కలిపి చెల్లించాలని కోరారు. బెల్లంపల్లి ఏరియాలో క్వార్టర్స్‌లో నివసిస్తున్న రిటైర్డ్ కార్మికులకు పట్టాలతో కూడిన యాజమాన్య హక్కులు కల్పించాలని, ఇతర ప్రాంతాల కార్మికులకు 250 గజాల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను రిటైర్డ్ కార్మికులందరికీ వర్తింపజేయాలని, ఆరోగ్య చికిత్సల కోసం రూ.25 లక్షల వరకు సింగరేణి సంస్థ భరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సొంత స్థలాల్లో నివసిస్తున్న రిటైర్డ్ కార్మికులకు రహదారులు, విద్యుత్, తాగునీటి సదుపాయాలు కల్పించాలని, బస్సు, రైలు ప్రయాణాల్లో ఉచిత సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ వ్యాధులతో బాధపడుతున్న కార్మికులకు అవసరమైన మందులను క్రమం తప్పకుండా అందించడంతో పాటు, హెల్త్ కార్డు ఆధారంగా ఆసుపత్రుల్లో చేరిన వారికి పూర్తిగా కోలుకునే వరకు వైద్య ఖర్చులు, రవాణా ఖర్చులను సింగరేణి భరించాలని కోరారు. మెడికల్ అన్‌ఫిట్ కార్మికుల కుటుంబ సభ్యుల పేర్లు, జనన తేదీలలో ఉన్న పొరపాట్లను సరిదిద్దుకునే అవకాశం కల్పించి, అర్హులైన కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగం వద్దనుకున్న మెడికల్ అన్‌ఫిట్, వాలంటరీ రిటైర్మెంట్ కార్మికులకు రూ.25 లక్షల ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బూడిది గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడు గుర్రం గంగయ్య, ప్రధాన కార్యదర్శి బాసబోయిన రవీందర్ కుమార్, మహిళా కార్యదర్శి కుందారపు శంకరమ్మ, ఉప ప్రధాన కార్యదర్శి దుర్గం శంకర్, ట్రెజరర్ కే. యాదగిరి, ప్రచార కార్యదర్శులు చిలుకూరి బానయ్య, పత్యం కనకయ్యతో పాటు సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# చట్టబద్ధంగా మాత్రమే దత్తత తీసుకోవాలి

**కలెక్టర్ కె. హరిత**
**అనదికారికంగా దత్తగా తీసుకోవడం నేరం**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 10:** పిల్లలు లేని దంపతులు ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవాలనుకుంటే తప్పనిసరిగా కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ మార్గదర్శకాల ప్రకారం చట్టబద్ధమైన విధానంలోనే దత్తత తీసుకోవాలని కలెక్టర్ కె. హరిత సూచించారు. చట్టబద్ధ ప్రక్రియలను పాటించకుండా మధ్యవర్తుల ద్వారా లేదా అనధికారికంగా దత్తత తీసుకోవడం చట్టరీత్యా నేరమని, అటువంటి చర్యల వల్ల భవిష్యత్తులో పిల్లలు, కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు ఈ రోజు మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన దుర్గం లింగయ్య -- రేణుక దంపతులకు చట్టబద్ధమైన రిలేటివ్ అడప్షన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం అడాప్షన్ ఆర్డర్ ప్రతిని కలెక్టర్ అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వరూపారాణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి సురక్షితమైన కుటుంబ వాతావరణంలో పెరిగే హక్కు ఉందని పేర్కొన్నారు. దత్తత ప్రక్రియ ద్వారా పిల్లలకు ప్రేమ, భద్రత, విద్య మరియు మంచి భవిష్యత్తు కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. దత్తత ప్రక్రియలో పారదర్శకత, చట్టబద్ధత మరియు పిల్లల సంక్షేమం ప్రధాన లక్ష్యాలని, అందువల్ల ప్రభుత్వం నిర్దేశించిన విధానాలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు., చట్టబద్ధమైన దత్తత ద్వారా పిల్లల హక్కులు పూర్తిస్థాయిలో పరిరక్షించబడతాయని, వారసత్వ హక్కులు, గుర్తింపు, విద్య మరియు ఇతర సంక్షేమ ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అనధికారికంగా మధ్యవర్తుల ద్వారా జరిగే దత్తతలు పిల్లల అక్రమ రవాణా, దుర్వినియోగం వంటి ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. దత్తత తీసుకోవాలనుకునే దంపతులు లేదా బంధువులు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని జిల్లా బాలల సంరక్షణ విభాగాన్ని సంప్రదించాలని కలెక్టర్ అన్నారు సంబంధిత అధికారులు దత్తతకు సంబంధించిన నిబంధనలు, అవసరమైన పత్రాలు మరియు చట్టబద్ధ ప్రక్రియలపై పూర్తి సమాచారం అందించి, దత్తత ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా సహకరిస్తారని తెలిపారు. జిల్లాలో పిల్లల హక్కుల పరిరక్షణ, బాలల సంక్షేమం,సురక్షిత బాల్య నిర్మాణం కోసం జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి న్నారు. ప్రజలు కూడా చట్టబద్ధమైన విధానాలను అనుసరించి ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిస్వరూపారాణి,జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్, ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్,మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది మరియు సంబంధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 10:** ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని 27వ వార్డులో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏర్పాటుచేసిన వార్డు సభకు మున్సిపల్ కమిషనర్ తిరుపతి, చైర్ పర్సన్ షహీన్ సుల్తానా తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదవారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, ప్లాస్టిక్ సంచులు, బాటిళ్లను చెత్త కుండీలలో మాత్రమే వేయాలని తెలిపారు. చెత్త చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి వర్షాకాలంలో మురికి కాలువలలో నీటిని అడ్డుకుని ఇండ్లలోకి చేరి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. ఈ విషయంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని తెలిపారు. అనంతరం పురపాలక సంఘం చైర్మన్, కౌన్సిలర్లతో కలిసి రెండు పడక గదుల ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వ పథకాల వినియోగంపై అవగాహన**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 10:** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ మదిరే అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం కాగజ్‌నగర్‌లోని సిర్పూర్ పేపర్ మిల్ క్లబ్‌లో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల నిర్వాహకుల కోసం నిర్వహించిన అవగాహన కార్యశాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైస్ మిల్లులు, జిన్నింగ్ మిల్లులు, సిమెంట్ ఇటుకల తయారీ యూనిట్లు, స్టార్టప్ సంస్థల ఏర్పాటుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్టార్టప్ ఇండియా పథకం ద్వారా నిధుల సమీకరణ, స్థానిక ఉపాధి కల్పన, ఆర్థికాభివృద్ధి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లాలో గుర్తించిన ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలు, ప్రభుత్వ నిధుల సదుపాయాలు, టీ-వర్క్స్ వంటి వేదికల ద్వారా అందుబాటులో ఉన్న సేవలను



వినియోగించుకోవాలని సూచించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) స్థాపనపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు నాణ్యమైన ఉత్పత్తుల తయారీపై దృష్టి సారించాలని అన్నారు. సోలార్ విద్యుత్ వ్యవస్థల ఏర్పాటు, పవర్ ఫ్యాక్టర్ సమస్యల నివారణ, పరిశ్రమల నిర్వహణలో సాంకేతికత వినియోగం వంటి అంశాలపై కూడా నిపుణులు వివరణ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ పథకాలు, రాయితీలను సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. కార్యశాలలో డీపీఐఐటీ ప్రతినిధి అన్షుల్ గౌతమ్, ఓడీఓపీ ప్రతినిధి హర్మన్ ప్రీత్ సింగ్, తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ప్రతినిధి ప్రణయ్, రిచ్ ప్రతినిధి కిషోర్ కుమార్, గ్రీన్‌టెక్ సోలార్ ప్రతినిధి జగన్ మోహన్, ఏబీబీ ప్రతినిధి యోగేశ్వరన్, స్కిల్ ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి చంద్రకాంత్ పాల్గొని వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యం

**జననినాదం,తిర్యాణి 10:** వర్షాకాలంలో దోమల వ్యాప్తి, సీజనల్ వ్యాధులను నివారించేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టినట్లు మందగూడ సర్పంచ్ తుంరం గోపాల్ తెలిపారు. బుధవారం గ్రామంలోని చింతల మాధర ప్రాంతంలో సైడ్ డ్రైనేజీలను శుభ్రపరచడంతో పాటు బావుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రదేశాలను తొలగించి దోమల పెరుగుదలకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్, ఎంఎల్‌హెచ్‌పీ లత సిరి, మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.


సర్పంచ్ తుంరం గోపాల్

# గంజాయి నిర్మూలన, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెరగాలి

**- డీజీపీ సి.వి. ఆనంద్, ఐపీఎస్ ... తోషం గ్రామసభలో పాల్గొన్న రాష్ట్ర డీజీపీ**

**యువత మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా...రోడ్డు ప్రమాదాల నివారణకు కలిసికట్టుగా కృషి చేయాలి**

**జననినాదం,ఆదిలాబాద్10:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్ మండలం తోషం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, ఐపీఎస్ పాల్గొన్నారు.గ్రామసభ ప్రారంభానికి ముందు ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం గ్రామ పెద్దలు, గ్రామస్తులు డీజీపీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుస్సాడి కళాకారులు సంప్రదాయ నృత్య ప్రదర్శనలతో అతిథులను ఆహ్వానిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆదివాసీల సమస్యలను డీజీపీ అడిగి తెలుసుకున్నారు. యువత గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలు వ్యక్తిగత జీవితాలతో పాటు కుటుంబాలు, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. యువత విద్య, క్రీడలు, ఉపాధి అవకాశాలపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా 30 మంది ఆటో డ్రైవర్లకు ప్రమాద సమయంలో ఉపయోగపడే ప్రథమ చికిత్స కిట్లను పంపిణీ చేశారు. ప్రమాదాల సమయంలో రక్తస్రావాన్ని నియంత్రించి ప్రాణాలను కాపాడడంలో ఈ కిట్లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.అదేవిధంగా తోషం, తోషం తాండా, రాగాపూర్, బోర్రమద్ది, పూనగూడ, తోయిగూడ గ్రామాలకు చెందిన ఆదివాసీ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షిస్తూ





ఐదు వాలీబాల్ కిట్లను అందజేశారు.గ్రామసభలో పాల్గొన్న సుమారు 200 మంది ప్రజలకు హెల్మెట్లను పంపిణీ చేసి, హెల్మెట్ ప్రాణ రక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. అలాగే కార్లలో ప్రయాణించే సమయంలో సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. రోడ్డు భద్రతపై కుటుంబ సభ్యుల్లో అవగాహన కల్పించడంలో మహిళల పాత్ర కీలకమని, వాహనాలు నడిపే వారు హెల్మెట్లు ధరించేలా ప్రోత్సహించాలని సూచించారు.యువతలో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలనే సదుద్దేశంతో నిర్వహించిన డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో పాల్గొన్న 75 మంది యువతకు లర్నింగ్ లైసెన్సులను అందజేశారు. ప్రతి వాహనదారుడు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అలాగే గతంలో లొంగిపోయిన ముగ్గురు మావోయిస్టులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్టీజోన్-1 ఐజీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, ఐపీఎస్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐఏఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్, అదనపు ఎస్పీ (అడ్మిన్) పి. మౌనిక, ఐపీఎస్, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, ఐపీఎస్, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, ప్రజలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జర్మన్ భాషా శిక్షణ ద్వారా విదేశీ ఉపాధి అవకాశాలు

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 10:** జర్మన్ భాష శిక్షణ ద్వారా విదేశీ ఉపాధి అవకాశాలు పెంపొందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం టాస్క్ ఆధ్వర్యంలో జిల్లాలోని మందమర్రి పట్టణంలోని ఇల్లందు క్లబ్ లో ఏర్పాటు చేసిన జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మండల తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు, టాస్క్ జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, టామ్ కామ్ మేనేజర్ నాగభారతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలని పట్టుదల ఉన్న వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా జర్మనీలో నైపుణ్యం కలిగిన యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జర్మనీలో నర్సింగ్, సాంకేతిక, పారిశ్రామిక రంగాలలో లక్షలాది ఉద్యోగాలలో ఖాళీలు ఉన్నాయని, తెలంగాణ యువత అవకాశాలను అందిపుచ్చుకునేలా రాష్ట్ర ప్రభుత్వం టాస్క్ ద్వారా జర్మన్ భాషా శిక్షణ అందిస్తుందని తెలిపారు. ఉద్యోగం ఎక్కడ లభిస్తే అక్కడికి వెళ్లి పని చేసే దృక్పథం యువతలో ఉండాలని తెలిపారు. తాను పారిశ్రామికవేత్తగా పని చేసిన అనుభవాన్ని ప్రస్తావిస్తూ మార్కెట్ ఉన్న ప్రాంతాలలో పరిశ్రమలు స్థాపించడం వల్ల వేలాది మందికి ఉపాధి కల్పించగలిగామని తెలిపారు. స్థానికతకే పరిమితం కాకుండా అవకాశాలను వెతుక్కుంటూ ముందుకు వెళ్లాలని యువతకు సూచించారు. జర్మనీలో వారానికి కేవలం 32 నుండి 35 గంటల పని సమయం మాత్రమే ఉంటుందని, మిగతా సమయంలో ఇతర నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జర్మనీలో నెలకు 2 లక్షల 50 వేల రూపాయలు, ఆపైన ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రైవేట్ ఏజెన్సీల మోసాలకు గురి కాకుండా ప్రభుత్వ సంస్థ అయిన టాస్క్ ద్వారా శిక్షణ పొంది విదేశీ ఉద్యోగాలను పొందాలని, ఇప్పటికే ఈ కార్యక్రమానికి 112 మంది యువత నమోదు చేసుకున్నారని, వారందరికీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ



అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం బాధ్యతగా తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం టామ్ కామ్ సంస్థకు 90 కోట్ల రూపాయలు అందించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు నెలకు 2 వేల రూపాయల స్టైఫండ్ అందిస్తోందని, అదే విధంగా జర్మన్ భాషా శిక్షణ పొందుతున్న అభ్యర్థులలో 80 శాతం హాజరు నమోదు చేసుకున్న వారికి కాకా వెంకటస్వామి ట్రస్ట్ తరఫున అదనంగా నెలకు 1 వేయి రూపాయల స్టైఫండ్ అందిస్తామని తెలిపారు. యువతలో క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యసాధనపై దృష్టి ఉండాలని, జర్మన్ భాషను నేర్చుకోవడానికి ప్రతిరోజూ సాధన చేయాలని సూచించారు. జర్మనీలో ఉద్యోగం సాధించాలనే స్పష్టమైన లక్ష్యంతో శిక్షణ పొందితే తప్పకుండా విజయం సాధిస్తారని అన్నారు. మందమర్రిలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపేందుకు ప్రతి వారం తాను స్వయంగా శిక్షణ కేంద్రాన్ని సందర్శించి అభ్యర్థులతో కలిసి జర్మన్ భాషను నేర్చుకుంటానని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. అంతకుముందు క్లబ్ ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం జర్మన్ భాషా శిక్షణలో బీటూ సర్టిఫికేషన్ పూర్తి చేసిన మరియన్ పాసల్, హుబా ఫాతిమా లకు ఆఫర్ లెటర్లు అందజేశారు.ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు, శిక్షకులు, యువత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 10:** జిల్లాలోని ప్రజల నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని తాండూర్, నెన్నెల, మందమర్రి మండలాల తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించి అధికారులతో సాదాబైనామా దరఖాస్తులు, భూభారతి పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకొని వచ్చి భూ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా సాదాబైనమా దరఖాస్తులను స్వీకరించి విచారణ చేపట్టడం జరుగుతుందని, ఇట్టి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పకడ్బందీగా విచారణ



చేపట్టి పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనలో సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన డీఎంహెచ్‌వోగా డా. సాధన

**కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వైద్యాధికారిణి**

**జననినాదం, ఆసిఫాబాద్ 10:** జిల్లాకు నూతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి (డీఎంహెచ్‌వో)గా బాధ్యతలు స్వీకరించిన డా. పి. సాధన బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టర్‌కు పూలమొక్కను అందజేశారు. డా. సాధనకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లాలో వైద్యశాఖ సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ వైద్యసేవలు ప్రజలకు సులభంగా అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు రోగులకు నాణ్యమైన చికిత్స అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మనోహర్, డా. నరేందర్ రాథోడ్



తదితరులు పాల్గొన్నారు.

# సి సి కెమెరాల ద్వారా ప్రమాదాలు, నేరాల నియంత్రణ

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 10:** సి సి కెమెరాల ఏర్పాటు ద్వారా ప్రమాదాలు, నేరాలను నియంత్రించవచ్చని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సి సి కెమెరాలను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి సి పి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఒక సి సి కెమెరా 100 పోలీసులతో సమానంగా విషయాలను గ్రహిస్తుందని, ప్రతి అంశాన్ని భద్రపరుస్తుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో, నేరాల నియంత్రణలో సి సి కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, హెల్మెట్/ సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవడమే కాకుండా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రహదారి ప్రమాదాల నియంత్రణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, స్వచ్ఛందంగా నిబంధనలు పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, రక్షణ సూత్రాలు పాటించాలని తెలిపారు. భీమారంలో మాత్రమే కాకుండా చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో సి సి కెమెరాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతకుముందు పోలీస్ స్టేషన్ ఆవరణలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా మొక్కలు నాటారు. మొక్కలు నాటి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలని, మాదకద్రవ్యాల విక్రయం, రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుని యువత భవిష్యత్తును కాపాడేందుకు అందరూ ముందుకు రావాలని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ సభ కార్యక్రమానికి రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి సి పి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, గ్రామ సర్పంచ్ విజయలక్ష్మిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళలను



కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం వివిధ వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో మహిళా సమాఖ్య సభ్యులకు మండలానికి ఒకటి చొప్పున ఆర్ టి సి బస్సులు అందజేయడం జరిగిందని తెలిపారు. వ్యాపార అభివృద్ధి కొరకు వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు అందించి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళను ఇంటి పెద్దగా గుర్తిస్తూ ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని, మొదటి విడతలో చెన్నూర్ నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు కేటాయించడం జరిగిందని, 2వ విడతలో 2వేల ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఒక్కరికి సన్న బియ్యం, అర్హులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల మందికి పెన్షన్లు అందించేందుకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు వివిధ వృత్తి విద్య కోర్సులలో నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజల సంక్షేమం దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలో చెన్నూర్ లో 100 పడకల ఆసుపత్రి త్వరలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా చెన్నూర్ నియోజకవర్గంలో వరి



ధాన్యం కొనుగోలు ప్రక్రియ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో త్వరలో స్టేడియం, నర్సింగ్ కాలేజ్ మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని,, ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని, సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వ్యవహరించాలని, పోలీసు శాఖ వారికి సహకరించాలని తెలిపారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలపై కార్యక్రమానికి హాజరైన ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు.రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని, మైనర్లు వాహనాల నడపకూడదని తెలిపారు.జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములై పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, సన్న బియ్యం, మహిళా సంఘాలకు ఆర్ టి సి బస్సులు అందించడంతో పాటు రైతుల సంక్షేమంలో భాగంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా చేపట్టడం జరిగిందని తెలిపారు.అనంతరం మండలానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు బీఆర్ఎస్ నాయకుల సన్మానం



**జననినాదం, తిర్యాణి 10:** తిర్యాణి మండల ఎంపీడీవో నగేశ్‌ను మంగి గ్రామపంచాయతీ బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మండల అభివృద్ధికి సహకారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మంగి మాజీ సర్పంచ్ రాయిసిడం శంకర్, మాజీ ఉపసర్పంచ్ బొజ్జిరావు, వార్డు సభ్యులు అడ రవీందర్, రాయిసిడం భూంరావ్, కనక జంగు, ఆత్రం రాజుబాయి పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ కార్యకర్తలు మడావి రాజు, టేకం భగవంత్‌రావు, టేకం మారు తదితరులు పాల్గొన్నారు.

## ఆటలో అపశ్రుతి.. గోడకూలి చిన్నారి మృతి

**అచలాపూర్‌లో విషాదం..**

**జననినాదం, తాండూర్ 10:** అచలాపూర్ గ్రామంలోని ఎస్సీ వాడలో బుధవారం విషాద ఘటన చోటుచేసుకుంది. శిథిలావస్థలో ఉన్న ఓ ఇంటి వద్ద చిన్నారులు ఆడుకుంటుండగా అకస్మాత్తుగా గోడ కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఏముర్ల



సుచిత్ర(5) అనే బాలిక గోడ కింద చిక్కుకుని అక్కడికక్కడే మృతిచెందింది. ఆమెతో పాటు ఉన్న మరో బాలిక ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి తప్పించుకోవడంతో ప్రాణాపాయం నుంచి బయటపడింది. సమాచారం అందుకున్న తాండూర్ ఏఎస్ఐ రాజమౌళి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలి తండ్రి శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. చిన్నారి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.